## పీడిత ప్రజల అభ్యున్నతికి సురవరం సుధాకర్‌రెడ్డి కృషి



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం | 26 మార్చి, 2026 | పేజీలు :08

# చట్టబద్ధమైన దత్తతే శ్రేయస్కరం

## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** మాతృత్వం ఒక వరమని, దానికి చట్టబద్ధమైన దత్తత మార్గమే శ్రేయస్కరమని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.బుధవారం కంచరకుంటలోని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ప్రత్యేక దత్తత విభాగాన్ని సందర్శించిన కలెక్టర్, కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ నిబంధనల ప్రకారం ఎంపికైన శిశువును హనుమకొండ జిల్లా వడ్డేపల్లికి చెందిన దంపతులకు దత్తతగా అప్పగించారు. ఆ దంపతులు నాలుగు సంవత్సరాల క్రితం దరఖాస్తు చేసుకున్నట్లు, సీనియారిటీ ఆధారంగా నాలుగు నెలల శిశువును దత్తతగా అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అక్రమ దత్తత చట్టవిరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడకూడదని సూచించారు. ప్రతి దత్తత కూడా కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ నిబంధనలకు అనుగుణంగా జరగాలని పేర్కొన్నారు.జిల్లా సంక్షేమ అధికారి ఎం. విశ్వజ మాట్లాడుతూ, ప్రత్యేక దత్తత విభాగం ద్వారా 2007 సంవత్సరం నుండి ఇప్పటి వరకు దేశీయ దత్తత కింద 220 మంది పిల్లలను, విదేశీ దత్తత కింద అమెరికా, మాల్టా, ఇటలీ, దుబాయి వంటి దేశాలకు 12 మంది పిల్లలను దత్తతగా ఇవ్వడం జరిగినట్లు తెలిపారు.కలెక్టర్ శిశు గృహంలో ఉన్న పిల్లలతో ముచ్చటించి, దత్తతకు అందజేయబడిన శిశువును ఎత్తుకొని ఆప్యాయంగా పలకరించి సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికి సుధాకర్, ఇంచార్జి జిల్లా శిశు పరిరక్షణ అధికారి ఎస్. ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం. మౌనిక, శిశు గృహ ఇన్‌చార్జి మేనేజర్ అనుముల మాధవి, సోషల్ వర్కర్ సంగి చైతన్య, నర్స్ పుల్ల మౌనిక మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంధన కొరత లేదు..
# తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు

## సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే చట్ట రిత్యా చర్యలు
## సిద్దిపేట పోలీస్ కమిషనర్ రశ్మీ పేరుమాళ్



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లాలో పెట్రోల్, డిజిల్ కొరత ఉందంటు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో ఏలాంటి వాస్తవం లేదని పోలీస్ కమిషనర్ రశ్మీ పేరుమాళ్ అన్నారు. జిల్లాలో పెట్రోల్ బంకుల్లో సరఫరాప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు. ఈమేరకు సిపి పత్రిక ప్రకటన విడుదల చేశారు. ప్రజలు అనవసరంగా ఆందోళనకు గురై. ఒకే సారి బంకులకు చేరుకోవటం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులతో పాటు సాధరణ పంపిణీకి అంతరాయం కలుగుతుందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మి వాహనదారులు తమ వాహనాల్లో ఫుల్ ట్యాంకు నింపుకోవటానికి అవసరానికి మంచి ఇంధనాన్ని నిల్వ చేయవద్దని సూచించారు. ఇలా చేయటం వల్ల ఇతరులకు అనవసరంగా అసౌకర్యం కలుగుతుందన్నారు. సాధరణ అవసరాల మేరకు ఇంధనాన్ని వినియోగించుకోవాలని కోరారు. నిర్ధారించని సమాచారాన్ని ఇతరులకు షేర్ చేయటం వల్ల ప్రజల్లో గందరగోళ సృష్టించవద్దని సూచించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంచని సూచించారు. ఎవరైన ఉద్దేశపూర్వకంగా అసత్య ప్రచారం చేసి.ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# 6200 మంది గిరిజనులకు ఉచిత వైద్య సేవలు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడవి ముత్తారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెగడపల్లి ఆశ్రమ పాఠశాలలో పోలీస్ మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ లు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు పోలీస్ శాఖ చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి శిబిరాల ద్వారా ప్రజల ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం పోలీస్ శాఖ సామాజిక బాధ్యతలో భాగమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మెడికల్ క్యాంపులు కొనసాగిస్తామని తెలిపారు. ఈ క్యాంప్ ద్వారా సుమారు 6200 మంది గిరిజనులకు ఉచిత వైద్య సేవలు అందించడం జరిగిందని. మొత్తం 34 మంది వైద్యులు 9 విభాగాల్లో సేవలు అందించారని ఎస్పీ తెలిపారు. ఈ శిబిరంలో గుండె, మూత్రపిండాలు, జనరల్ మెడిసిన్, స్త్రీరోగాలు, కంటి, చర్మ, చెవిముక్కు



గొంతు, ఎముకలు, కీళ్ల సంబంధిత వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, అదనంగా రక్త పరీక్షలు, 2డి ఎకో, ఈసీజీ వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. యశోద హాస్పిటల్ (హైదరాబాద్), ఏకశిల హాస్పిటల్ (హనుమకొండ), సిగ్మా హాస్పిటల్, కూరపాటి హాస్పిటల్స్, శరత్ లేజర్ ఐ కేర్ (హనుమకొం), భూపాలపల్లి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు చెందిన నిపుణులైన వైద్యులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఎఫ్ఓ నవీన్ రెడ్డి, అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్ ఓ శ్రీదేవి, డీఎస్పీ సూర్యనారాయణ, సిఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు పట్టాలివ్వాలని మంత్రి పొంగులేటికి సిపిఐ వినతి



వివరాలు మెయిన్‌లో...

## రాష్ట్ర ఫొటోగ్రఫి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మంద కార్తీక్‌గౌడ్

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట డివిజన్‌కి చెందిన ఫోటో గ్రాఫర్ మంద కార్తీక్ గౌడ్‌ను తెలంగాణ రాష్ట్ర ఫొటో గ్రాఫి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు, కమిటీ చేతుల మీదుగా మంద కార్తీక్ గౌడ్ కు రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా పత్రాన్ని అందించారు. చడం జరిగింది. నర్సంపేట పట్టణంలోని ముగ్దుంపురం గ్రామానికి చెందిన మంద కార్తీక్ చెన్నారావుపేట మండల అసోసియేషన్ అధ్యక్షులుగా, గతంలో నర్సంపేట డివిజన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా, రెండు సంవత్సరాలుగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు నిర్వహించారు. ఈమేరకు మంద కార్తీక్ గౌడ్‌కు రాష్ట్ర సంఘం గుర్తించి జిల్లా సంఘం అనుమతితో రాష్ట్ర కార్యవర్గం లోకి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర కార్యవర్గంలోకి చోటు కల్పించినందుకు సహకరించిన రాష్ట్ర ,జిల్లా, డివిజన్,మండల ఫోటో గ్రాఫర్లకుమంద కార్తీక్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## గిరిజన నాయకుల అరెస్టులు ఖండిస్తున్నాం

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన నాయకుల పై జరిగిన ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తూ వారిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని ములుగు జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మండలంలోని రాంనగర్ గ్రామంలో మీడియాతో గోవింద్ నాయక్ మాట్లాడుతూ ఆయన పేర్కొన్నారు గిరిజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వం వివిధ జిల్లాల్లో గిరిజన లంబాడా నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు నిరసన హక్కు వాక్ స్వాతంత్ర్య హక్కులను హరించకూడదని ఆయన స్పష్టం చేశారు హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై శ్రీ సంత సేవాలాల్ మహారాజ్ టాను నాయక్ విగ్రహాలను ప్రతిష్ఠించాలని గిరిజనులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచులు సీతారాం నాయక్ మాలోత్ గాంధీ రాకేష్ మాజీ సర్పంచ్ మోహన్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## 'డయల్ యువర్ ఆర్‌టిసి డిఎం' సద్వినియోగం చేసుకొండి

**ప్రజాపక్షం/ములుగు:**ములుగు జిల్లా పరిధిలో గురువారం జరిగే డయల్ యువర్ డిఎం టిజిఆర్‌టిసి డయల్ యువర్ ఆర్‌టిసి కార్యక్రమం నేడే దిగ్విజయం చేయాలని వరంగల్ 2 డిపో ఆర్‌టిసి డిఎం ఎం రవిచందర్ కోరారు. మధ్యాహ్నం 12గంటల నుండి 1గంటల వరకు టిజిఆర్‌టిసి వరంగల్ 2 డిపో నందు డయల్ యువర్ ఆర్‌టిసి డిఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ములుగు జిల్లా పరిధిలో ప్రయాణికులు 9959558556 నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను టిజిఆర్‌టిసి, వరంగల్ 2 డిపో డిఎంకు సలహాలు సూచనలు సమస్యలను తెలియజేయవచ్చును. కావున ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ ఎం రవిచందర్ తెలిపారు.

# సిలిండర్లు అందుబాటులో వుండేలా చూడాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నాగయ్య

**ప్రజాపక్షం/ నర్సంపేట :** పశ్చిమాసియాలో యుద్ధాన్ని రగిల్చిన అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని ఖండించాలని, గాజా, వెనిజులాపై దాడులకు పాల్పడి, తదనంతరం ఇరాన్‌పై యుద్ధానికి దిగిన అమెరికా, ఇజ్రాయిల్ తాజాగా క్యూబాపై కన్ను వేయడాన్ని సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నాగయ్య అన్నారు. సిపిఎం నర్సంపేట పట్టణ మండల పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ ధరతో పాటూ నిత్యావసరాల ధరలు తగ్గించాలని, గ్యాస్ సిలిండర్ల కొరత లేకుండా అందరికీ అందుబాటులో వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇరాన్‌పై అమెరికాఇజ్రాయిల్ జరుపుతున్న యుద్ధం మన జీవితాలపై పెను ప్రభావాన్నే చూపుతోందని. కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం పరిస్థితులను అంచనా వేయడంలో, అవసరమైన చర్యలు తీసుకోవడంలో విఫలం కావడంతో, చిన్న చిన్న గ్రామాల్లో కూడా గ్యాస్ సిలిండర్లకు కొరత ఏర్పడిందని, అంతేకాకుండా ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్ ధరలను పెంచేసింది. ఫలితంగా కూరగాయలు, బియ్యం, ఇతర నిత్యావసరాల ధరలు పెరిగిపోయి మనపై భారాన్ని పెంచాయి. ఇరాన్‌పై జరుగుతున్న దాడుల్లో ఆ దేశ కీలక నేతలతో సహా వేలాదిమంది మరణించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య, కమిటీ సభ్యులు ఈసంపల్లి బాబు, సిపిఎం పట్టణ కార్యదర్శి 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్, పట్టణ కమిటీ సభ్యులు మలహలరావు కందికొండ రాజు, కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, గడ్డమీద బాలకృష్ణ , కత్తి కట్టయ్య, సూరయ్య, ఎండి ఫరీదా, వజ్జంతీ విజయ, ఉదయగిరి నాగమణి, బిట్ర స్వప్న, కొలకోట అనిల్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో సిసి రోడ్డు సనులకు శ్రీకారం

**ప్రజాపక్షం/గూడూరు;**గ్రామీణ అభివృద్ధికీ దోహదనడేలా ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద సీసీ రోడ్డు నిర్మాణ సనులను గ్రామ సర్పంచ్ ధారావత్ బాలాజీ ప్రారంభంచారు. గూడూరు మండలంలోని దుబ్బగూడెం గ్రామంలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులు బానోత్ బిక్షం ఇంటి నుండి ధారావత్ గణేష్ ఇంటి వరకు సుమారు రూ. 5లక్షల వ్యయంతో ఈ రహదారి నిర్మాణం చేపట్టబడింది. ఈప నులు ఓమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాదవ పెద్ది రమేస్‌చంద్రర్‌రెడ్డి సహకారంతో ప్రారంభమైనట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన రహణా సదుపాయం కల్పించడం వర్షాకాలంలో సమస్యలు తగ్గించడం ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ జర్పుల దర్మందర్ వార్డుసభ్యులు అంగోత్



లలిత మంకిడి రాజీత దరంసోత్ రమేష్ భూక్య సుశీల భూక్య శారధ దఆరవత్ భాస్కర్ దారవత్ సురందర్ గ్రామ పెద్దలు స్థానికులు పాల్గోని పనులు ప్రారంభాన్ని అభినందించారు. గ్రామాభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపడుతామని నాయకులు హామీ ఇచ్చారు.

# గూడూరులో పెన్షనర్ల ఆందోళన

### వాలిడేషన్ యాక్ట్ 2026 రద్దు చేయాలని డిమాండ్

**ప్రజాపక్షం/గూడూరు;** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విరమణ పోందిన ఉద్యోగుల సంఘం గూడూరు వాలిడేషన్ యాక్ట్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం గూడూరు తహశీల్దార్ నాగ భవాని కి వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వాలిడేషన్ యాక్ట్ 2026కు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈచట్టం పెన్షనర్ల ఆర్థిక హక్కులను దెబ్బతీసేలా ఉందని సంఘ సభ్యులు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు.పెన్షనర్లకు నష్టం కలిగించే ఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 2026 జనవరి 1 నుండి అమలు చేయాల్సిన పిఆర్‌సి డిఆర్ వంటి ప్రయోజనాలను ఆలస్యం చేయకుండా వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పెన్షన్ చెల్లింపులు ఇతర ఆర్థిక హక్కుల విషయంలో జరుగుతున్న అలస్యం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులకు వినతి పత్రం సమర్పించారు. పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించపోతే రాబోయే రోజుల్లో మరింత ఉగ్రస్థాయిలో ఆందోళనలు చేపడుతామని సంఘం నాయకులు హెచ్చరించారు. సంఘం నాయకులు రావులసత్యనారాయణ, చీర భిక్షపతి, చేన్నబోయిన ఉప్పలయ్య,వాసం బధ్రయ్య, కో ముర‌య్య, యదగిరిస్వామి, చాపల నాగయ్య ,పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను విస్మరించిన ప్రభుత్వాలు

### ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

**ప్రజాపక్షం/ నర్సంపేట:** అమెరికా ట్రంప్ ఆదిపత్య ధోరణితో యుద్ధోన్మాదంతో నియంతృత్వంగా వ్యవహరిస్తూ దేశాల మధ్యన చిచ్చు పెడుతూ అమాయక ప్రజలను బలికొంటున్నదని, ప్రపంచ అశాంతిని సృష్టిస్తుందని అలాంటి విధానాలకు మోదీ ప్రభుత్వం వత్తాసు పలకడం సిగ్గుచేటని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కమిటీ సమావేశం కామ్రేడ్ సింగతి మల్లికార్జున్ అధ్యక్షతన నర్సంపేట పార్టీ ఆఫీసులో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ ఇరాన్ తో ఇజ్రాయిల్ అమెరికా యుద్ధంలో అమాయక పసిపిల్లలు మహిళలు సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రపంచవ్యాప్తంగా చమురు గ్యాస్ కొరత ఏర్పడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా అనుసరిస్తున్న సామ్రాజ్యవాద దోపిడీ విధానాలతో అనేక దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పెత్తందారి పోకడలను అనుసరిస్తూ యుద్ధాలను ప్రేరేపిస్తూ ఆయుధ సంపత్తి వ్యాపారాన్ని కొనసాగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో యుద్ధాన్ని వ్యతిరేకించుతూ నష్టపోయిన దేశాలకు అండగా నిలవాల్సిన మోదీ ప్రభుత్వం యుద్ధోన్మాద అమెరికా ట్రంప్ చర్యలకు వత్తాసు పలకడం ఎంతవరకు సమంజసం అన్నారు. దేశంలో గ్యాస్ చమురు నిలువలు తగ్గిపోయి ధరలు పెరుగుతున్న స్థితిలో యుద్ధాలకు వ్యతిరేకంగా నిలబడాల్సిన మోదీ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరించడం దారుణమన్నారు. ప్రపంచ శాంతి కోసం ప్రజలంతా నిలబడాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ప్రజా వ్యతిరేక ట్రంప్ మోడీ విధానాలను ప్రజల్లో బట్టబయలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల ప్రయోజనార్థం ప్రవేశపెట్టాల్సిన కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి స్వార్థపూరిత ప్రయోజనాల కోసం ప్రవేశపెట్టడం జరుగుతున్నదని, ఈ క్రమంలో ప్రజలు అనేక అవస్థలు పడుతున్న ప్రాధాన్యతలకు అనుగుణంగా కేటాయింపులు జరుపకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజా వ్యతిరేక కేంద్ర రాష్ట్ర బడ్జెట్లను వ్యతిరేకిస్తూ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ అమలును నిరసిస్తూ ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, కన్నం వెంకన్న, మంద రవి, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుసుంబ బాబురావు, నాగెల్లి కొమురయ్య, మాలోత్ సాగర్, ముక్కెర రామస్వామి, సుంచ జగదీశ్వర్ లతోపాటు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాజీపేటలో ఘనంగా సురవరం 84వ జయంతి

**ప్రజాపక్షం/కాజీపేట :** హనుమకొండ జిల్లాలోని కాజీపేట మండలంలోని మడికొండ మెయిన్ రోడ్డు చౌరస్తాలో సిపిఐ కాజీపేట మండల సమితి కార్యదర్శి మాలోత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి 84వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి అనేక పర్యాయాలు నల్లగొండ జిల్లాలో రెండు సార్లు ఎంపీగా గెలుపొందిన వ్యక్తి సురవరం అని కొనియాడారు. ఆయన అన్ని పార్టీల వారికి అభిమాన నాయకునిగా అందరి అభిమానాలను చురగొన్న వ్యక్తిగా నిలిచారని, సురవరం సుధాకర్ రెడ్డి పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యురాలు రాస మల్ల దీన, లకావత్ లక్ష్మి, సిపిఐ నాయకులు వక్కల ప్రదీప, మునిగాల ఐలయ్య పాల్గొన్నారు.

## గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** ప్రభుత్వాలు గర్భిణీలకు,బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగంచేసుకోవాలని నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ అన్నారు. ఐసిడిఎస్ నర్సంపేట ప్రాజెక్ట్ పరిధిలో నర్సంపేట పట్టణం లోని శాంతి నగర్ అంగన్వాడీ కేంద్రంలో ప్రాజెక్ట్ సిడిపిఓ మధురిమ అధ్యక్షతన ఏఎల్ఎంఎస్‌సి కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈసమావేశంలో గర్భిణీ స్త్రీలు గాజుల జ్యోతి, జగన్నాధ దీపిక లకు శ్రీమంతం నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్, సిడిపిఓ మధురిమ మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మాతా శిశు సంక్షేమం కోసం పౌష్టికాహారం అందించడంతో పాటు పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్నామని తెలిపారు. గర్భిణీగా నమోదైనప్పటి నుండి పిల్లలకు ఐదు సంవత్సరాలు పూర్తి అయ్యేవరకు అందించే సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం చైర్మన్ శ్రీలక్ష్మి రామానంద్, కౌన్సిలర్ బత్తిని రాజేందర్‌లను శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ బత్తిని రాజేందర్, సూపర్ వైజర్ అరుణ, స్థానిక అంగన్వాడీ టీచర్ దాసరి రమాదేవి, నల్లా భారతి, గొట్టె రాధ, బత్తిని శిరీష, ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షురాలు నాడెం రాజ్యలక్ష్మి , బాలుగు రజిత, ఆర్‌పి అనిత, జ్యోతి, దీపిక, సంధ్య, మమత, స్వాతి, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## తెలంగాణ గురుకుల సెట్‌లో లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

**ప్రజాపక్షం/దుగ్గొండి:** మండలంలోని రేకంపల్లి లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో గత నెల ఫిబ్రవరి 22న 35 మంది నాల్గొవ తరగతి విద్యార్థులు గురుకుల సెట్ పరీక్షకు హాజరు కాగా అందులో 29 మందిఫస్ట్ లిస్టులో పాసయ్యారని లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరస్పాండెంట్ గట్టి కొప్పుల విజేందర్ తెలిపారు. ఈసందర్భంగా వారిని ఆయన అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది నిరుపేద విద్యార్థుల కు మంచి భవిష్యత్తునిస్తున్న ఏకైక స్కూల్ లిటిల్ ఫ్లవర్ స్కూల్ మాత్రమేనని అన్నారు. గత 17 సంవత్సరాల నుండి ఎంతో కష్టపడి ఎందరో పేద పిల్లలకు దారి చూపిస్తున్న లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఒక్కటేనని అన్నారు. విద్యార్థులు కష్టపడి ఉన్నత చదువులు చదివి కన్న తల్లిదండ్రుల ఆశయాలను తీర్చాలని, నేర్పిన గురువుల ఆశయాలను నిలబెట్టాలన్నారు.గురుకుల సెట్‌లో వి ద్యార్థులు సీట్లు రావడానికి కృషి చేసిన పాఠశాల టీచర్స్ అనిత, రాధిక, సుప్రజా,విష్ణు,సుధాకర్,డిజివన్‌మనుకృష్ణలనుఅభినందించారు.

## అసెంబ్లీ ముట్టడి..అరెస్టు చేసిన పోలీసులు

**ప్రజాపక్షం/నర్సింహులపేట:**బంజారల ఆరాధ్యదైవం సేవాలాల్ పుణ్యక్షేత్రం నిర్మించాలని డిమాండ్ చేస్తు చలో అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన బంజార నాయకులను బుధవారం పోలీసులు అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని ,కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం గిరిజన బిడ్డలమని గుర్తుచేశారు.శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసే స్వేచ్ఛ కూడా ఈ ప్రభుత్వంలో తమకు లేకుండాపోయిందని అక్రమ అరెస్టుల వల్ల తమ ఉద్యమాలను ఆపలేరని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు .అరెస్టు అయిన వారిలో ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు ఉదయ్ నాయక్,సేవాలాల్‌సేన అధ్యక్షుడు, శంకర్‌లు ఉ న్నారు.

## హుస్సేన్ నాయక్‌కు విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకుల పరామర్శ

**ప్రజాపక్షం/గూడూరు;** జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి లచ్చానాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిగా విషయం తెలుసుకున్న విశ్రాంతి ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు రావుల సత్యనారాయణ చిర బిక్షపతి ఎర్రబెల్లి ప్రభాకర్ రావు చాపల నాగయ్య జనార్ధన్ చారి స్వామి చిన్నబోయిన ఉప్పలయ్య కృష్ణమూర్తి ఆధ్వర్యంలో బుధవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మచ్చర్ల గ్రామంలో ఆయనను కలిసి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి లచ్చానాయక్ మృతి కుటుంబానికీ తీరని లోటుని తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## కారు యాక్సిడెంట్ చేసిన నిందితుడు అరెస్టు

**ప్రజాపక్షం/నర్సింహులపేట:**కారుతో వృద్ధుడి యాక్సిడెంట్ చేసిన నిందితుడిని స్థానిక పోలీసులు పట్టుకున్నారు.ఎస్సై మాలోతు సురేష్ వివరాల ప్రకారం..మండలంలోని ఒంటాగుడిసె తండాకు చెందిన సైదులు(65)తండా సమీపంలో గొర్రెలను మేపడానికి వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందాడు.గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందినట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ క్రమంలో సీసీ కెమెరాలను పరిశీలించిన పోలీసులు మండలంలోని బొజ్జన్నపేట గ్రామానికి చెందిన రమేష్ కారుతో ఢీకొట్టి పరారైనట్లు గుర్తించారు.బుధవారం నిందితున్ని పట్టుకుని అరెస్టు చేసి,కారును అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై చెప్పారు.ఈ సందర్భంగా కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితున్ని పట్టుకున్న కానిస్టేబుళ్లు తప్పెట్ల రమేష్,అజిత్‌లను ఎస్సై అభినందించారు.

## తహసీల్దార్‌కు రిటైర్డ్ ఉద్యోగుల వినతి

**ప్రజాపక్షం/కమలాపూర్:**25 మార్చి 2025ను నిరసన దినంగా పాటిస్తున్నామని రిటైర్డ్ ఉద్యోగుల సంఘ నాయకులు కమలాపూర్ తహశీల్దార్ సురేష్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయాన్ని ఉపసంహరించుకుని భారతదేశంలోని ప్రభుత్వ పింఛన్‌దారులకు చట్ట సవరణ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కమలాపూర్ మండల పెన్షన్‌దారులు అంకతి జనార్ధన్, పింగిలి దేవేందర్ రెడ్డి, వాసాల జనార్ధన్, ఈశ్వరయ్య, నాదబ్రహ్మం, వెంకటయ్య, సంజీవ రెడ్డి, బుచ్చయ్య, వెంకటేశ్వర్లు వినతి పత్రాన్ని అందజేశారు.

## గ్రామపంచాయతీ కార్యదర్శికి ఘనసన్మానం



**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని పీచర గ్రామపంచాయితీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన అనిల్‌కుమార్‌ను బుధవారం గ్రామసర్పంచ్ అనితనర్సింగారావు,ఉపసర్పంచ్ ప్రశాంత్,కాంగ్రెస్ పార్టీ మండలనాయకుడు రఘునాయకుల ప్రమోద్‌రెడ్డి,శ్రీధర్‌రెడ్డి,దామెర నరేష్,నితిన్ తదితరు శాలువాతో సన్మానం చేశారు .

## చట్ట సభలలో బిసిలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి

### బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు

**ప్రజాపక్షం/ వరంగల్ :** కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేసి నియోజకవర్గాల పునర్విభజన చట్టం చేసే ముందే ప్రస్తుత సమావేశాలలోనే బిసిలకు చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు చేయాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక సభ, శాసన సభలకు 50 శాతం సీట్లు పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చట్టం చేయడానికి ఆదరబాదరగా సిద్ధమవుతున్న నరేంద్ర మోదీ ప్రభుత్వం, దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బిసిలకు చట్టసభలలో 50శాతం రిజర్వేషన్ కల్పించాలని ఉద్యమాలు ఉద్ధృతంగా సాగుతున్న పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండడం దుర్మార్గమన్నారు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ, ఇండియా కూటమి సభ్యులు పార్లమెంట్ లో ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా ఒత్తిడి తేవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆలోచన ప్రకారం 50శాతం స్థానాలు పెరిగితే లోకసభలో 816 గా సభ్యుల సంఖ్య పెరిగితే అందులో ఎస్సీ రిజర్వుడు 126, ఎస్టి రిజర్వుడు 70 వరకు , మహిళలకు 273సీట్లు రిజర్వ్ అవు తాయని తెలుస్తున్నదన్నారు. అన్ని శాసనసభలలో 50శాతం సీట్లు పెరుగుతాయన్నారు. చట్టసభలలో బడుగు బలహీన వర్గాలకు న్యాయబద్ధమైన వాటా లేకుంటే ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదమన్నారు. తరతరాలుగా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో వెనుకకు నెట్టివేయబడిన బిసిలకు సామాజిక న్యాయం జరిగేందుకు చట్టసభలలో 50శాతం రిజర్వేషన్ కల్పించి సామాజిక న్యాయం చేకూర్చాలన్నారు. 33 శాతం మహిళా రిజర్వేషన్ల లో బిసి సబ్ కోటా నిర్ణయించాలన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బిసి వ్యతిరేక విధానాలను విడనాడి, బిసిల న్యాయమైన డిమాండ్స్ ఆమోదించి అమలు పరచాలని డిమాండ్ చేశా రు.

## కొత్తగూడలో ఆశా కార్యకర్తల ఆందోళన

### డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని డిమాండ్



**ప్రజాపక్షం/కొత్తగూడ/గూడూరు;**మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో ఆశా కార్యకర్తలు తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమం బుధవారం చేపట్టారు.ఈసందర్భంగా వారు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.తమకు రావలసిన వేతనాలు సౌకర్యాలు ఇతర హక్కుల విషయంలో తక్షణ చర్యలు తీసుకొవాలని కోరారు. అనంతరం ఇల్లందు నర్సంపేట ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి తమ నిరసనను మరింత ఉద్ధృతం చేశారు.తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈనిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ తొలగించే వరకు పోరాటం ఆగదు

### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి

**ప్రజాపక్షం/కాజీపేట :** మడికొండ యార్డులో చెత్తగుట్టలుగా పేరుకుపోయి విష రసాయనాలు వెలువడి మంటలు చెలరేగుతున్నాయని,దీని నుంచి వచ్చే పొగతో మడికొండ,రాంపూర్, ఎలుకుర్తి,నర్సింగరావు పల్లె, అయోధ్య పురం, కుమ్మరిగూడెం, ధర్మారిగూడెం,బాపూజీ నగర్, డీజిల్ కాలనీ,కడిపికొండ,తరాలపల్లి వాసులు అష్ట కష్టాలు పడుతున్నారని ఎంసిపిఐ(యు)హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి అన్నారు. ఎంసీపీఐ(యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మడికొండ – రాంపూర్ ప్రాంతాల మధ్యనున్న డంపింగ్ యార్డ్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ రెడ్డి హంసారెడ్డి మాట్లాడుతూ 11 ఏళ్లుగా రాంపూర్ డంపింగ్ యార్డ్ ఒక్కటే దిక్కైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రతిరోజు 480 టన్నుల చెత్త రాంపూర్ డంపింగ్ యార్డ్ కు చేరడంతో రాంపూర్ డంపింగ్ యార్డ్ మొత్తం జామైందనీ అన్నారు.నెలరోజులుగా వెలువడిన వడుతున్న పొగతో స్థానిక ప్రజలు అల్లాడుతున్నారని వారన్నారు. ప్రస్తుతం నాలుగు లక్షల టన్నుల చెత్తాచెదారం పేరుకుపోయిందని ,చెత్త సమస్య రోజురోజుకూ తీవ్రతరం అవుతోందని, గాలి,నీరు,నేల చుట్టు పరిసర ప్రాంతాలు కాలుష్యం బారిన పడి నిత్యం పొగ విషవాయువులతో ప్రజల ప్రాణాలను మారణకాండలా దహించి వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైల్వే జేఏసీ చైర్మన్ కొండ్ర నర్సింగరావు, వైస్ చైర్మన్ జి.భాస్కర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి పాల్గొన్నారు.

## "సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం ఆటో డ్రైవర్ల బాధ్యత"

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం ఆటో డ్రైవర్ల ప్రధాన బాధ్యత అని,వరంగల్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని వరంగల్ పోలీస్ కమిషనర్ వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.రోడ్డు ప్రమాదాలను నివారణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చర్యలలో భాగంగా, "ఆరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని 25 నుండి ఈ నెల 31వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాజీపేట రైల్వే ఆడిటోరియంలో వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ వలన జరిగే ప్రమాదాలను నివారించాలని సూచించారు. ప్రయాణికుల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని వాహనం నడపాలని, మితిమీరిన ప్రయాణికులను ఎక్కించకూడదని తెలిపారు.అలాగే, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. ప్రతి డ్రైవర్ రోడ్డు నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని చెప్పారు.ఈ అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ అధికారులు ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై ముఖ్యమైన సూచనలు అందించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, జీబ్రా క్రాసింగ్ వద్ద జాగ్రత్తలు తీసుకోవడం, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతపై తమ బాధ్యతను గుర్తించి, నిబంధనలు పాటిస్తామని ఆటో డ్రైవర్లు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ట్రాఫిక్ కాజీపేట ఏసీపీలో సత్యనారాయణ, ప్రశాంత్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లువెంకన్న, సీతారెడ్డి, సుజాతతో పాటు కాజీపేట ఇన్స్పెక్టర్‌సుధాకర్ రెడ్డి ఇతర పోలీస్ సిబ్బందిపాల్గొన్నారు.

## న్యాయం చేయాలంటూ ఎస్‌సి, ఎస్‌టి కమిషన్‌కు ఫిర్యాదు

**ప్రజాపక్షం/జనగామ:**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పై వనిత టీ స్టాల్ నిర్వాహకురాలు పాలమాకుల చిన్న మంజుల ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. ప్రభుత్వం అనుమతించిన స్టాల్‌ను తొలగించేందుకు అదికారులు ఇబ్బందులకు గురి చేశారని ఆమె ఆరోపించింది. కలెక్టర్‌ను కలిసి వినతిచేసినా అవమానకరంగా ప్రవర్తించారని, గన్‌మెన్‌తో నెట్టివేయించారని తెలిపింది. దీంతో హైధరాబాద్‌లో కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను వారు కలిసి న్యాయం కోరారు. ఈ అంశంపై కలెక్టర్‌కు నోటీసులు జారీ చేస్తామని చైర్మన్ తెలిపారు. అలాగే సీఎంకు నివేధిక పంపనున్నట్లు తెలిపారు. ఫిర్యాదుపై వేగంగా ధర్యాప్తు చేసి బాధితురాలికి న్యాయం చేయాలని డీసీపీ రాజమహేంద్ర నాయక్‌కు ఆదేశాలు జారీ చేశారు. బాధిత మహిళ వెంట వివిధ సంఘాల నాయకులు లలిత, విజయ్, గోపి, కరుణాకర్, తదితరులున్నారు.

## జర్నలిస్ట్ విజయ్‌కుమార్ మృతి...పలువురి సంతాపం

**ప్రజాపక్షం/జనగామ:** గత కొంతకాలంగా అస్వస్థతతో ఉన్న సీనియర్ జర్నలిస్ట్ రచ్చ విజయ్‌కుమార్ (74) బుధవారం తెల్లవారు జామున తుదిశ్వాస విడిచారు. ప్రస్తుతం నివాసం ఉంటున్న హైదరాబాద్ నాగోల్‌లో అంత్యక్రియలు గురువారం జరుగుతాయని ఆయన సోదరుడు రచ్చ రమేష్ తెలిపారు. జనగామ పట్టణానికి చెందిన విజయ్ కుమార్ ఈనాడు, ఆంధ్రభూమి, ఆంధ్ర జ్యోతి దిన పత్రికలలో జనగామ విలేకరిగా పనిచేశారు. ఆయన మరణవార్త విని సీనియర్ జర్నలిస్ట్, లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరుశరాములు, తదితరులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. విజయ్‌కుమార్‌తో కలిసి పనిచేసిన మలితరం పాత్రికేయులు పార్నంది వెంకటస్వామి, ఎం శివకుమార్, జి కృష్ణ, ఐజేయూ నాయకుడు దాసరి కృష్ణారెడ్డి, జనగామ పాత్రికేయులు విచారం వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు. ఆయన మృతిపట్ల మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్, లవకుమార్ రెడ్డి, రాజమౌళి, లక్ష్మి నారాయణ నాయక్, తదితరులు సంతాపం ప్రకటించారు.

## రాష్ట్రస్థాయి టిఎంయుఎన్ పోటీలకు ఎంపికైన కూనూర్ విద్యార్థులు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** జిల్లా స్థాయిలో మంగళవారం నిర్వహించిన తెలంగాణ మోడల్ యునైటెడ్ నేషన్ పోటీలలో విద్యార్థులు అమూల్య, నీలు పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైన సందర్భంగా వారిని పాఠశాల హెచ్ఎం పర్వజ్, ఉపాధ్యాయులు అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు అమూల్య, నీలు భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. పీఎం శ్రీ పాఠశాలల కార్యక్రమాలలో భాగంగా ఈ పోటీలలో చౌడారం ఆదర్శ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్పెల్ బీ, క్విజ్ పోటీలలో కీర్తన, నిత్యశ్రీ పాల్గొన్నారు.

## సీతారాముల కల్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరణ



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండల కేంద్రంలోని దొడ్డుగుట్ట వద్ద గల శ్రీ అయోధ్య రామాలయం వద్ద ఈనెల 27న జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్‌లో బుధవారం ఆలయ ధర్మకర్తలైన పాశం నిరంజన్, పాశం దయాకర్, పాశం రాజేంద్ర ప్రసాద్‌ల ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ బొల్లం ఉమారాణిరాజీవ్‌ల చేతుల మీదుగా 107వ శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉమారాణి మాట్లాడుతూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారామచంద్రస్వామి వారి కృపా కటాక్షాలకు పాత్రులు కాగలరని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయితి సెక్రటరీ బాలకిషన్, ఉప సర్పంచ్ ద్యావర యాకయ్య, వార్డు సభ్యులు స్పందన్, శ్రీనివాస్, గ్రామస్థులు శతరాశి రాములు, రాఘవరెడ్డి, దుబ్బాక నాగేష్, శాడ శ్రీనివాస్, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడిగా బందు క్రాంతి



**ప్రజాపక్షం/భూపాలపల్లి:**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి పార్టీ జిల్లా కార్యదర్శిమారపల్లి మల్లేష్ మాట్లాడుతూ పార్టీ భూపాలపల్లి జిల్లా కమిటీ సభ్యుడిగా బందు క్రాంతి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మారీ శ్రీకాంత్, బందు సుజాత స్వాతిలతోపాటు తదితరు లు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా ఓరుగంటి కృష్ణ

**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుని గా గణపురం ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా చెల్పూర్ ఉప సర్పంచ్ పోనగంటి మాలహల్ రావు, ఉపాధ్యక్షులుగా మైలారం గుర్రం లావణ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కనిపర్తి వినయ్ అప్పయ్య పల్లె, ప్రధాన కార్యదర్శి, మారవేణి ఐలయ్య బుద్దారం, కోశాధికారి చౌదరి స్వప్న బసవరాజుపల్లి, ప్రచార కార్యదర్శిగా దంసాని శ్రీకాంత్ నగరం పల్లె, సహాయ కార్యదర్శిగా తూర్పునూరి రమేష్ గౌడ్ కర్కపల్లి, అధికార ప్రతినిధిగా తరగొప్పుల రాజు కొండాపూర్, కమిటీ మెంబర్లుగా ఇసుముల మమత సీతారాంపూర్, భోగం రమా సాయిలు బురకాయల గూడెం, బరిగల శోభ గాంధీనగర్ ఎన్నికయ్యారు.

## పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు

డిఇఒ రాజేందర్



**ప్రజాపక్షం/గణపురం:**విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గురువుల సేవలు అమూల్యమైనవనిడిఇఒరాజేందర్ పేర్కొన్నారు. గణపురం మండల కేంద్రం లోని జెడ్పీహెచ్ఎస్ సాంఘికశాస్త్ర ఉపాధ్యాయురాలు మదాడి హేమలత పదవీ విరమణ బుధవారం పాఠశాలలో ప్రత్యేక సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ, ఉపాధ్యాయులు కేవలం పాఠాలు చెప్పేవారు మాత్రమే కాదని, భావి భారత పౌరులను నిర్మించే శిల్పులని అన్నారు. హేమలత తన సుదీర్ఘ వృత్తి జీవితంలో ఎంతో మంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. అనంతరం హేమలత దంపతులను ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో అఫ్రోజ్, సర్పంచ్ రాధిక శ్రీనివాస్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సుభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోతుకు ప్రవీణ్

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోతుకు ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం నుండి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం ఉదయం అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ లు మాట్లాడుతూ, విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. బుధవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని బయలుదేరుతున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేసిన భూపాలపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారని అన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలని, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, విద్యారంగానికి అధిక బడ్జెట్ కేటాయించి ప్రభుత్వ విద్యాసంస్థలను మెరుగుపరచాలనీ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి రెండున్నర సంవత్సరాలు గడుతున్నప్పటికీ ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రికి కేటాయించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రిగా కొనసాగుతున్న విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టు ఉందని హెద్దేవ చేశారు. అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాలను ఆపలేరని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యురాలు జడల రాజేశ్వరి, జిల్లా నాయకులు పోతుల పవన్, పంగా మహేందర్, రావుల శివ, పొన్నగంటి రాజేష్, గంప రాజు పాల్గొన్నారు.

## బ్యాంకింగ్ సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**బ్యాంకింగ్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో మంజూరు నగర్‌లో కొత్తగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం మంజూరు నగర్‌లో ఎస్బీఐ బ్రాంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో భాగంగా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవల విస్తరణ అత్యంత అవసరమని తెలిపారు. ఈ కొత్త బ్రాంచ్ ప్రారంభం ద్వారా స్థానిక ప్రజలకు సులభంగా బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వస్తాయని, ముఖ్యంగా రైతులు, చిన్న వ్యాపారులు మరియు మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే, డిజిటల్ బ్యాంకింగ్ సేవలను ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఆధునిక సాంకేతికతతో కూడిన సేవలు అందించడం ద్వారా సమయం ఆదా అవుతుందని, పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. సేవల్లో ప్రజల మన్ననలు పొందాలని ఈ బ్రాంచ్‌లో సేవింగ్స్ ఖాతాలు, రుణ సదుపాయాలు, డిజిటల్ లావాదేవీలు, ఏటీఎం సేవలు వంటి అన్ని రకాల బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజల ఆర్థిక అవసరాలను తీర్చడంలో ఈ బ్రాంచ్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్డియం తిరుపతి, డిజిఎం గన్ శ్యాం సోలంకి, ఆర్ఎం సుబ్బారావు, సింగరేణి జీఎం రాజేశ్వర రెడ్డి, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అమరవీరుల ఆశయాలతో ప్రజా ఉద్యమాలు కొనసాగించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై అమరవీరుల ఆశయాల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు కొనసాగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పాలకుర్తి మండలంలోని బొమ్మెర గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కర్ర వీరయ్య దశదిన కర్మ కార్యక్రమంలో బావి వద్ద ఏర్పాటుచేసిన స్థూపం దగ్గర సిపిఎం జెండా ఆవిష్కరించి కనకారెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి ప్రాంతంలో నాటి నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన వారిలో కర్ర వీరయ్య ఒకరన్నారు. నేటి తరానికి ఎర్రజెండాను అమరవీరుల ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని పోరాటాలు నిర్వహించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సోమన్న, విజేందర్, మండల నాయకులు సోమసత్యం, మదార్, నాగయ్య, సురేష్, సురేందర్, కొమురయ్య, చరణ్, సులోచన, అంజమ్మ, సుహాసిని, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు లేదా?

### అక్రమ అరెస్టు చేయడం పిరికిపంద చర్య ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడిది ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి జగన్

**ప్రజాపక్షం/లింగాలఘనపూర్:**రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు ఉదయం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ముందస్తు అరెస్టు చేయడం పిరికిపంద చర్య అని జగన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో ముఖ్య నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం దారుణం అన్నారు. బచ్చన్నపేట మండలం నుంచి మండల కార్యదర్శి మురళి పలు మండలాల నుంచి అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మండల కార్యదర్శి జగన్ మాట్లాడుతూ, ప్రజాపాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మేలు చేయకుండా అడిగిన వారి పైన కేసులు పెట్టడం నిజంగా ఒక పిరికిపంద చర్యన్ని అన్నారు. తక్షణం విద్యార్థి నాయకుల పైన పెట్టిన కేసులను బేషరతిగా ఎత్తివేసి పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెండ్ విడుదల చేయాలని, తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 20 కేటాయింపు చేయాలని, ఎన్ఈపి 2020 అమలు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, అలాగే ఖమ్మం, అదిలాబాద్ జిల్లా కేంద్రంగా జనరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని పలు డిమాండ్లతో ఎస్ఎఫ్ఐ నాయకులు అసెంబ్లీ ముట్టడి పిలుపునిచ్చారు అని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి విద్యార్థుల పక్షాన చిత్త శుద్ధి చూపి సవితి తల్లి ప్రేమ విడువాలని అన్నారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడికి వెనుకాడబోమని డిమాండ్ చేశారు. అలాగే ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపిన డిమాండ్ లను తక్షణమే పరిష్కరించక పోతే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యేలా కార్యాలయాలు ముట్టడికి పిలుపునిస్తామన్నారు.

## ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలు మానుకోవాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని దాని స్థానంలోనే విబిజి రామ్‌జి పథకాన్ని తీసుకువచ్చి గ్రామీణ పేదలను తీవ్ర అన్యాయానికి గురి చేసిందని వెంటనే ఈ పథకాన్ని రద్దు చేసి ఎంజీఎన్ఆర్ఈజీను పటిష్టంగా అమలు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న, మదార్ అన్నారు. బుధవారం మండలంలోని ఈరవెన్ను గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పోచయ్య, యాదగిరి, సోమయ్య, ఎల్లయ్య, పోశయ్య, ఎల్లయ్య, యాదగిరి, అండాలు, ధనమ్మ, పిచ్చమ్మ, అనసూర్య, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని గొల్లపల్లి గ్రామంలో మాజీమంత్రి దయాకర్‌రావుకు ఆప్తులైన ఆకవరం నరసింహారెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న దయాకర్ రావు ఆయన స్వగ్రామానికి వెళ్లి నరసింహారెడ్డి పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తీగల పరుశరాములు, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దయాకర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్‌ని పరామర్శించిన సర్పంచ్ పెద్ది

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కామారెడ్డి గూడానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఉప సర్పంచ్ పులిపంపుల భాస్కర్ కుమారునికి యాక్సిడెంట్ కావడంతో జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ హాస్పిటల్‌కు వెళ్లి భాస్కర్ దంపతులను పరామర్శించడం జరిగింది. వారి వెంట కాంగ్రెస్ జిల్లా నాయకుడు ధర్మారెడ్డి, వార్డు సభ్యుడు రమేష్, సీపీఎం నాయకులు రమేష్, నాయకులు జాకీర్, కాంగ్రెస్ నాయకులు షబ్బీర్, చిన వెంకన్న, మల్లేష్, అబ్బయ్య, తదితరులున్నారు.

## అంగన్వాడీ పిల్లలకు యూనిఫామ్స్ పంపిణీ

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని ధరావత్ తండాలోని అంగన్వాడి సెంటర్‌లో గ్రామ సర్పంచ్ ధరావత్ అనిత పిల్లలకు యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు చిన్నారులను క్రమం తప్పకుండా అంగన్వాడి సెంటర్లకు పంపాలన్నారు. ఆయాలు చిన్నారులకు పౌష్టికాహారం అందించి వారి ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాలు నాయక్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రవీందర్ నాయక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి, కార్యదర్శి కరుణాకర్, అంగన్వాడి టీచర్ అరుణ, రాంధన్, మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తాంజనేయ స్వామి ఆలయంలో రజతోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**వరంగల్ నగరంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి 25 సంవత్సరాల వేడుకలు హంటర్ రోడ్డులో జాగర్లమూడి కోటయ్య, సతీష్ శర్మల ఆధ్వర్యంలో పుణ్యాహవచనము, వాస్తు హోమం, కుంభాభిషేకం, రజతోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ అధ్యక్షుడు గోనెల రవీందర్, ప్రధాన కార్యదర్శి బురెల సత్యనారాయణ, కోశాధికారి ఇరుకు కోటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు తోట సంపత్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవునూరి అంజయ్య, హనుమకొండ జిల్లా కార్యదర్శి మాటేటి రాధిక ప్రదీప్ చైతన్య, కోశాధికారి చౌళ్ల లక్ష్మ ణ్ రావులు పాల్గొన్నారు. అధ్యక్షుడు గోనెల రవీందర్ మాట్లాడుతూ గతంలో అసోసియేషన్ ప్రక్కన వాగులో అంజనేయస్వామి విగ్రహం దొరకగా విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రతి సంవత్సరం శ్రీరామనవమి, హనుమాన్ జయంతి, స్వామి వారి నక్షత్ర హోమాలు నిత్య నైవేద్యాలు, అంగరంగ వైభవంగా జరిపించామన్నారు.గుజ్జ ప్రభాకరరావు, దుబ్బ రమేష్, వద్నాల మల్లయ్య, ఇరుకుల్ల రమేష్, పబ్బ విశ్వ ప్రసాద్, సింగిరికొండ మాధవ్ శంకర్, బండారి దామోదర్, శివకుమార్, తక్కళ్ళపల్లి యుగేందర్ రావు, వరంగల్, హన్మకొండ రైస్ మిల్లర్స్ కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

# కుటుంబ వ్యవస్థ బాగుంటేనే దేశం బాగు

## మాజీమంత్రి గుండె విజయరామారావు



**ప్రజాపక్షం/ వేలేరు :** సమాజంలో కుటుంబ వ్యవస్థతోనే దేశ అభివృద్ధి ముడిపడి ఉందని కుటుంబ వ్యవస్థ బాగుంటేనే దేశం బాగుంటుందని మాజీమంత్రి గుండె విజయరామారావు అన్నారు.బుధవారం వేలేరు మండలకేద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులకు ఒక్కరోజు శిక్షణాకార్యక్రమాన్ని పార్టీ మండలఅధ్యక్షుడు కాట్రేవుల రాజుయాదవ్ అధ్యక్షతన నిర్వహిచిన పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ 2026 కార్యక్రమానికి ముఖ్యఅథిధిగా హాజరై మాట్లాడారు,ప్రతిఇంటిలో కుటుంబ సభ్యులమధ్య సఖ్యత,ప్రేమ,అనుబంధం ఉండి అందరూకలిసి మెలిసి ఉంటేనే ఆఇల్లు,ఆగ్రామం తద్వారా దేశం బాగుటుందని అన్నారు.ఐక్యమత్యంతో అందరూ కలిసి ఉడాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా బూతుస్థాయి నుండి పార్టీనీ పటిష్టంగా ఉండేలా ప్రతినాయకుడు కార్యకర్త,కృషిచేసి రాబోయే ఎన్నికలలో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషిచేయాలని అలాగే గ్రామాలలో ప్లాస్టిక్ వాడకం విచ్చలవిడిగా ఉంది కనుక ప్లాస్టిక్ వడకం వలన కలిగే అనర్దాలు తెలసుకొని పర్యావరణాన్ని కాపాడలని కోరారు.కార్యక్రమంలో జనగామ జిల్లా ప్రశిక్షణ మహాభియాన్ కన్వీనర్ బల్ల శ్రీనివాస్,ఐలోని అంజిరెడ్డి,గాజుల సంపత్,బొజ్జపెల్లి సుభాష్,పెరుమాండ్ల అమరేందర్‌రెడ్డి,కాదుగాయ రమేష్,సీత సంపత్,దుర్గాప్రసాద్‌రావు,కీర్తి సురేష్,లోనే శివాజి,అ శోక్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలంలోని బంజర్‌పల్లి గ్రామ పరిధిలోని పొన్నాలవాడలో సిసి రోడ్ల నిర్మాణం పూర్తి కావడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి కట్టుబడి ఉందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ రాథోడ్, గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పనులకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ అభివృద్ధి కార్యక్రమానికి సహకరించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ మండల కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధి దిశగా ఇటువంటి పనులు కొనసాగాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# చంద్రుగొండలో సిసి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలో గ్రామాభివృద్ధికి మరో ముందడుగు పడింది. ఎంఎల్‌ఏ దొంతి మాధవ రెడ్డి సహకారంతో రూ.5లక్షల ఎంఆర్‌జిఎస్ నిధులతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ బక్కి కవిత అశోక్ కొబ్బరికాయ కొట్టి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో మౌళిక వసతుల అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని, ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్ర సాంబయ్య, వార్డు సభ్యులు బోనగిరి సుస్మిత శివ, కొత్తూరు అనిషా నవీన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోక అనిల్‌తో పాటు పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఈ అభివృద్ధి పనులపై సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం, స్థానిక ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బాధిత కుటుంబానికి సర్పంచ్ పరామర్శ



**ప్రజాపక్షం/ములుగు:** మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీ దేవిపేటలో అనారోగ్యంతో మృతి చెందిన ఇల్లందుల ఆగమ్మ కుటుంబాన్ని సర్పంచ్ బొమ్మకంటి వంశపతి రమేష్ లు బుధవారం సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండ తిరుపతి, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు కట్టెకోళ్ల వెంకటేష్, మండల ఎస్‌టి సెల్ అధ్యక్షులు, రామప్ప ట్రస్టు బోర్డు డైరెక్టర్ మూడు విరేష్, సీనియర్ నాయకులు కాసాని శ్రీహరి, గాజవేని ధనుంజయ్, గాజవేని రమేష్, యూత్ నాయకులు గాజర్ల చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# చుక్కా సత్తయ్య విగ్రహావిష్కరణ మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ఈ నెల 29న కేంద్ర సంగీత నాటక అకాడమీ జాతీయ పురస్కార గ్రహీత, ఒగ్గు కళా సామ్రాట్ డా. చుక్కా సత్తయ్య 91వ జయంతి సందర్భంగా జనగామ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేయనున్న ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమ సందర్భంగా పోస్టర్‌ను మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా. చుక్కా సత్తయ్య ఒగ్గు కళారంగంలో అలుపెరుగని కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. ఆయన విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఆవిష్కరించడం జరుగుతుందని కావున కవులు, కళాకారులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పర్వతాలు, కౌన్సిలర్లు మధు, రమరాజు, నాయకులు సిద్దయ్య, ధర్మపురి శ్రీనివాస్, మంగళంపల్లి రాజు, మల్లికాంబ, మధుసూధన్, తదితరులు పాల్గొన్నారు.

# మెరిసిన పులిగిల్ల ఆణిముత్యాలు..



**ప్రజాపక్షం / నడికూడ:** గురుకుల ప్రవేశ పరీక్షలో 5వ తరగతి ప్రవేశానికి నిర్వహించిన పరీక్షలో నడికూడ మండలం ఎంపీయూపీఎస్ పులిగిల్ల గ్రామ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి అర్హత సాధించారు.ఈ పరీక్షలో గౌరీమిట్టల్,అభిరామ్,సహస్ర,రాజకుమార్ విద్యార్థులు విజయాన్ని సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ మాట్లాడుతూ,విద్యార్థుల కృషి,పట్టుదల,ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్ల ఈ విజయం సాధ్యమైందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో కూడా నాణ్యమైన విద్యతో మంచి ఫలితాలు సాధించవచ్చని వారు పేర్కొన్నారు.విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ,విద్యార్థులను,తల్లిదండ్రులు ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమా,పద్మ,కవిత,ప్రదీప్,రాజేష్ పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లు రద్దు చేసేంతవరకు పోరాడుదాం

## సిపిఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి పిలుపు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మికులకు నష్టం చేసే విధంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్లను తక్షణమే ఈ పార్లమెంటు సమావేశాలలో రద్దు చేయాలని అంతవరకు కార్మికులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలనీ సీపీఎం జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి కార్మిక, కర్షక రైతు వ్యవసాయ కూలీలకు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సిపిఎం వెస్ట్, సౌత్ , నార్త్ మండల కమిటీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వెస్ట్ మండల కార్యదర్శి వాంకుడోత్ వీరన్న అధ్యక్షత వహించగాముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కార్మికులకు, కష్టజీవులకు మోడీ వ్యతిరేకంగా పనిచేస్తున్నాడని ఆయన మండి పడ్డారు. అందులో భాగంగానే ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి యజమానులకు కార్మికులను కట్టు బానిసల్లాగా మారుస్తున్నారని అన్నారు. అలాగే విబిజి రాంజీ బిల్లు, విద్యుత్ సవరణ ముసాయిదా బిల్లు, విత్తన చట్టం, తీసుకువచ్చి ప్రైవేట్ కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను తీసుకొస్తూపేదలకు 100 రోజులు ఉపాధి కల్పించే గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి కూలీల పొట్ట కొడుతుందని ఆయన మండిపడ్డారు. అలాగే సంస్కరణ బిల్లు తీసుకురావడం ఫలితంగా ప్రజలందరి మీద అధిక బారాలు పడతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకపక్క ధరల పెరుగుదల విద్య, వైద్యం,నిరుద్యోగ, దారిద్యం నివారించకుండా కార్మికులకు కష్టజీవుల పొట్టన కొట్టే చర్యలు చేపడుతున్న మోడీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏం చుక్కయ్య, బొట్ల చక్రపాణి, జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్, నార్త్ మండల కార్యదర్శి గాదె రమేష్, కార్యకర్తలు దూడపాక రాజేందర్ డి.రమేష్, ఇంజపెల్లిరాజు, పొట్లపల్లి రాజు,రవీందర్, సమ్మయ్య, సుగుణ, మణమ్మ, వీరన్న, రాజయ్య శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# స్వయం పరిపాలన దినోత్సవం..



**ప్రజాపక్షం/నర్సింహులపేట:** మండలంలోని పడమటిగూడెం ప్రైమరీ స్కూల్లో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఒక్కరోజు టీచర్ల వేషధారణలో స్కూల్లో తమ విధులు నిర్వహించి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.స్కూల్ నిర్వహణలో తమదైన స్టైల్‌లో బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహించారు.డీఈవోగా సాత్విక్,ఎంఈవోగా సానియా,హెచ్‌ఎంగా నందిత వ్యవహరించారు.కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం ఎర్ర పూర్ణచందర్,టీచర్లు శ్రీనివాస్,నట్టే శేఖర్,మురళీధర్,తిరుపతయ్య,వెంకన్న,సీఆర్‌పీ దాసరోజు శేషుకుమార్ పాల్గొన్నారు.

# పర్యావరణ సమతుల్యతకు అడవులు

**ప్రజాపక్షం/మహాదేవపూర్;** పరావరణ సమతుల్యతకు అడవులు దోహదపడతాయని డిఎఫ్ఓ సందిప్ రెడ్డి అన్నారు బుధవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో నేషల్ గ్రీన్ కార్ప్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు వసుధ ప్రియ,మద్కు మధు,లీలా రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తన బంతుల తయారి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులతో వాతావరణ సమతుల్యత సాధ్యమని అన్నారు.వర్షాకాలంలో ఖాళీ ప్రదేశాలలో విత్తన బంతులను చల్లితే మెక్కలుగా మెలకెత్తి వృక్షాలుగా పెరుగుతాయని అన్నారు.విత్తన బంతులు చల్లడం వల్ల చవకగా దట్టమైన అడువులు పెంచవచ్చని అన్నారు.అనంంతరం పాఠశాల ప్రధానోపాద్యాయుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విత్తన బంతులు రోడ్ల ప్రక్కన,చెరువు గట్లపై చల్లడం ద్వారా నేల కోతను అడ్డుకోవచ్చని,జీవవైవిద్యాన్ని కాపాడవచ్చని అన్నారు. కార్యక్రమంలో ట్రైనీ ఐఎఫ్ఎస్ ఎస్ చంద్ర సింగాల్,రేంజ్ అధికారి రవి,ఉపాధ్యాయులు సుధారాణి,సరితాదేవి,ఒలి పాష,వీరేశం,సమ్మయ్య,రజిత,శాహిద,ప్రసూన,దీపిక,పూర్ణిమ,అంజనేయులు,అజ్మత్ పాష,డిప్యూటి రేంజ్ అధికారి రాజేశ్వర్ రావు,బీట్ అధకారి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# కొడవటూర్ శ్రీసిద్దేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.3,59,197

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కొడవటూరు స్వయంభు శ్రీసిద్దేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.3,59,197 సమకూరినట్లు ఈవో చిందం వంశీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 జనవరి 04 నుండి మార్చి 24 వరకు 80 రోజుల కానుకల ఆదాయాన్ని ఆలయ మండపంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ భువనగిరి ఇన్స్‌పెక్టర నిఖిల్ పర్యవేక్షణలో లెక్కించారు.ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి ఓం నమశివాయ, గ్రామ సర్పంచ్ కవిత మురళి, ఉప సర్పంచ్ దయాకర్‌రెడ్డి, మాజీ దేవస్థాన డైరక్టర్ కరుణాకర్‌రెడ్డి, ఆలయ అర్చకులు, సిబ్బంది లక్ష్మి కాంత్‌రెడ్డి, మహబూబాబాద్ శ్రీలక్ష్మి వెంకటేశ్వర సేవ సమితి వారు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న సర్పంచ్



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కొన్నె గ్రామంలో శ్రీ కోదండరామ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో బుధవారం మొదటి రోజున గణపతి పూజ మొదలుకొని పుణ్యవచనం, ఉత్సవ అఖండ దీపారాధన, రక్షాబంధనము, ఉత్సవ మూర్తులకు అభిషేకం, మంటపారాధన తదితర కార్యక్రమాలలో సర్పంచ్ కోడూరి స్వర్ణలత శివకుమార్ పాల్గొనడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మూడు రోజుల పాటు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. మూడో రోజు నవమి రోజు సీతారాముల కళ్యాణ మహోత్సవ అనంతరం పల్లకి సేవ కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు హనుమంతరావు, సిద్దార్థ శర్మ, రాములు, సిద్దారెడ్డి, రామాంజనేయులు, లక్ష్మణ్ గౌడ్, భద్రయ్య, అభినయ, సంపత్, శ్రీరాములు, స్వామి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి కృషి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం లింగోజిగూడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా అన్నారు. బుధవారం ఆయన జరుగుతున్న గుడి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణ పనులలో భాగంగా తనవంతు సహకారం తప్పకుండా అందిస్తానని అన్నారు. అదేవిధంగా గ్రామంలో ఇటీవల మృతిచెందిన రెండు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, బాసంపల్లి అరవింద్ గౌడ్, మొలుగు నర్సింలు, బీఆర్‌ఎస్ గ్రామ కమిటి అధ్యక్షులు రాజు, గౌరిశంకర్, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ మండల పరిధిలోని నాగులపల్లి గ్రామంలో బుధవారం సర్పంచ్ కొర్పోల్ సుమతి శివ కుమార్ ఆధ్వర్యంలో సంగారెడ్డి ఎం.ఎన్.ఆర్ హాస్పటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ కొర్పోల్ సుమతి శివకుమార్ మాట్లాడుతూ తమ గ్రామంలో ఎంఎన్ఆర్ ఆస్పత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి గ్రామ ప్రజలకు ఉచితంగా పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. అందుకు ఎంఎన్ఆర్ ఆస్పత్రి యాజమాన్యానికి సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఇంద్రసేనా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు రమేష్, తదితరులు ఉన్నారు.

## ఆదర్శ గ్రామమే లక్ష్యం

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ :** రాజకీయా పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసి బస్వాపూర్‌ను ఆదర్శ గ్రామంగా మార్చడమే లక్ష్యంగా అభివృద్ధి చేయనున్నట్లు సర్పంచ్ అలేటి కవిత లోలకర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బస్వాపూర్ గ్రామంలో ఎన్ఆర్ ఈజిఎస్ పథకం ద్వారా మంజూరైన రూ. 4 లక్షల నిధులతో గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ప్రభుత్వం నుండే వచ్చే నిధులతో తమ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా మారుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు ఇంద్రసేనా రెడ్డి, నర్సింహారెడ్డి, యాదగిరి, బాలకృష్ణ, ఈదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట ఆసుపత్రిపై కాంగ్రెస్ సర్కార్‌కు చిన్నచూపు

ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా
వెయ్యిపడకల ఆసుపత్రి
27 నెలల్లో సిద్దిపేట ఆసుపత్రికి
తట్టెడు మట్టి ఎత్తలేదు
అసెంబ్లీలో ప్రస్తావించిన హరీష్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిన్నచూపు ఎందుకు? ఎక్కడ వేసిన గొంగళి అన్నట్లుగా వెయ్యి పడకల ఆసుపత్రి ఉందని మాజీ మంత్రి, డిప్యూటి ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వాన్ని నిలదీశారు. బుధవారం అసెంబ్లీలో సిద్దిపేటలో నిర్మించిన వెయ్యి పడకల ఆసుపత్రి,నర్సింగ్ కళాశాల పనులు ప్రారంభం చేయాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట మెడికల్ కళాశాల టీచింగ్ ఆసుపత్రి పనులు 90శాతం మా ప్రభుత్వ హయాంలోనే పూర్తయినాయని, 10 శాతం పనులు మాత్రమే మిగిలిఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఈ 27 నెలల్లో మట్టి ఎత్తిన పాపానపోలేదన్నారు. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా దృష్టికి పలుమార్లు తీసుకెళ్లిన కాని అంగుళం కూడ పనులు కదలలేదన్నారు.వెంటనే మిగిలిన పనులు పూర్తి చేసి ప్రజలకు ఆరోగ్య సేవలు అందుబాటులోకి తేవాలన్నారు. అదేవిధంగా సిద్దిపేట మెడికల్ కళాశాల అనుబంధ నర్సింగ్ కళాశాలనుఏర్పాటు చేసుకున్నామని, గత ప్రభభుత్వ హయాంలోనే కాలేజీ పనులు సైతం 80 నుండి 90 శాతం వరకు పూర్తయినాయన్నారు. ఈ ప్రభుత్వంలో ఎక్కడికక్కడే ఆగిపోయాయని. ప్రస్తుతం కిరాయి భవనంలో కళాశాల నడుస్తుందని, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని చెప్పారు. మిగిలిన పనులు వెంటనే పూర్తి చేసి విద్యార్థులకు కళాశాల వినియోగంలోకి తేవాలని కోరారు.

# 28 న జాతీయ లోక్ అదాలత్

ఎస్‌పి పరితోష్ ఫంకజ్

**ప్రజాఫక్షం/సంగారెడ్డి :** ఈ నెల 28 న నిర్వహిచనున్న జాతీయ లోక్ ఆదాలత్ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ క్షణికావేశంలో జరిగిన తప్పులను సరిద్దుకునేందుకు లోక్ ఆదాలత్ ఒక మంచి అవకాశమని తెలిపారు. అనవసర వివాదాలకు దూరంగా ఉండి జీవితాలను ఇబ్బందులకు గురి చేయకూడదని సూచించారు. జిల్లావ్యాప్తంగా నమోదై చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న కేసులలో కక్షిదారులు పరస్పర అవగాహనతో రాజీ పడేందుకు లోక్ ఆదాలత్ దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ నెల 28 న జరగనున్న జాతీయ లోక్ ఆదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజీ పడదగిన కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు సివిల్ వివాదాలు, ఆస్తి విభజన కేసులు కుటుంబ వైవాహిక వివాదాలు ,బ్యాంకు రికవరీ కేసులు విద్యుత్ చౌర్యం చెక్ టౌన్స్ కేసులు తదితరాల్లో ఇరువర్గాల సమ్మతితో రాజీ కుదుర్చుకోవచునన్నారు. సైబర్‌నేరాల విషయంలో భాదితులు కోల్పోయిన డబ్బులను తిరిగి పొందేందుకు చర్యలు తీసుకోవలని అదికారులకు సూచించారు. రూ. 25,000 కంటే తక్కువ మొత్తాని కోల్పోయిన సందర్భంలో లోక్ ఆదాలత్ లో పిర్యాదు చేసి కోర్టు అనుమతితో ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండానే రీఫండ్ ప్రక్రియను పూర్తి చేసుకునే అవకాశం ఉందన్నారు. జాతీయ లోక్ ఆదాలత్ విజయవంతం కావడానికి అధికారులు నుంచి కానిస్టేబుల్ వరకు ప్రతి ఒక్కరూ బాద్యతాయుతంగా వ్యవహరించాలని రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాల కు కౌన్సిలింగ్ నిర్వహించి ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించాలని అన్నారు. లోక్ ఆదాలతత్ ద్వారా వేగవంతమైన ,సులభమైన పరిష్కారం లభిస్తుందని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

# సిబ్బందిపై పనిభారం తగ్గించకపోతే ఆందోళనకు సిద్ధం

జిల్లా అధ్యక్షుడు కాల్వ చక్రధర్ హెచ్చరిక



**ప్రజాపక్షం / గజ్వేల్ :** వైద్య సిబ్బందిపై పని భారం తగ్గించకుంటే ఆందోళనకు దిగుతామని జిల్లా అధ్యక్షులు కాల్వ చక్రధర్ హెచ్చరించారు. గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ ఆవరణలో పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (3194) (ఐఎన్టియుసి) సిద్దిపేట జిల్లా 2వ కార్యవర్గ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం సేవంలదిస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది రాత్రింబవళ్ళు విధుల్లో నిమగ్నమవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారీ విధుల్లో 60 శాతం సమయం ఆన్లైన్, ఆఫ్ లైన్ పనులకే సరిపోతోందని, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరతతో పనిభారం పెరిగి సిబ్బంది శారీరకంగా, మానసికంగా కృంగిపోతున్నట్లు స్పష్టం చేశారు. ఆశా కార్యకర్తలు సమ్మెలో ఉన్న సమయంలో, కుష్టు వ్యాధి గుర్తింపు సర్వే కోసం క్షేత్రస్థాయి సిబ్బందిని ఇంటింటికి వెళ్ళమనడం సమంజసం కాదని నిలదీశారు. కుకునూరుపల్లి, దౌల్తాబాద్, అక్కన్నపేట, కొండపాక పీహెచ్‌సీల్లోని సమస్యలను జిల్లా కలెక్టర్ మరియు డీఎంహెచ్ఓ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అయితే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, సిబ్బంది రేషనలైజేషన్ చేపట్టాలని, ప్రకటించిన పిఆర్సి అమలు చేయాలని, డీఏ బకాయిలు విడుదల చేయాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందిని క్రమబద్ధీకరించి వారికి రావాల్సిన10 నెలల వేతన బకాయిలను చెల్లించాలని, మెడికల్ బిల్లులు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, 36 రకాల ఆన్లైన్ యాప్స్, 36 రకాల రిజిస్టర్ల పేరుతో సిబ్బందిని వేధిస్తున్న అధికారుల తీరు మారాలని కోరారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్త ధర్నాలు నిర్వహిస్తామని, అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే సమ్మె నోటీసు ఇచ్చి వైద్య సేవలను నిలిపివేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేతలు కుమారస్వామి, కాసుల రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, భూంపల్లి రాజు, చెరుకు భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, కాల్వ శోభ, ఆదిమూలం నారాయణ, దేవసాని వాసుదేవ్, మంగ పాల్గొన్నారు.

## పెన్షన్ వ్యాలిడిషన్ చట్టాన్ని రద్దు చేయాలని వినతి

**ప్రజాపక్షం/టేక్మాల్ :** కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లకు తీవ్ర నష్టాన్ని కలిగించే పెన్షన్ వాలిడిషన్ చట్టం 2025 తక్షణమే రద్దు చేయాలని విశ్రాంతి ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు నారయణ అన్నారు. బుధవారం ఆ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్మార్ తులసీరాంకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనవరి ఒకటి 2026 కంటే ముందు ఉద్యోగ విరమణ పొందిన వారిని,ఆ తర్వత విరమణ పొందిన పెన్షనర్లను వేర్వేరుగా విభజించడం సరికదన్నారు. గతంలో ఇస్తూ వచ్చి వేతన సవరణలు (పిఆర్సీ), కరువు భత్యం (డీఏ) పెంపుదలలు ఇక పై ఉండవని పేర్కోనడం పెన్షనర్ల జీవితలను దెబ్బతీయడమేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి శంకర్రావు, నర్సింలు, ఆశోకిరెడ్డి, ధనుంజయ్య, రాజు, శివలింగప్ప తదితరులు ఉన్నారు.

## మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరం

సిఐ జాన్ రెడ్డి



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి అన్నారు. బుధవారం నర్సాపూర్ మండల పరిధిలోని నాగులపల్లి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రతల, మాదక ద్రవ్యాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ జాన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు విద్యార్థులు చిన్న వయసులో వాహనాలు నడపవద్దని సూచించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచిగా చదివి ఉన్నత వ్యక్తులుగా తయారు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొర్పోల్ సుమతి శివకుమార్, ఉపాధ్యాయులు ప్రసన్నకుమార్ తదితరులు ఉన్నారు.

## సురభి ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి సమీపంలోని సురభి ఆసుపత్రిలో సిద్దిపేటలోనే మొట్ట మొదటి సారిగా ఓఆర్ఐఎఫ్ ద్వారా అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి విజయవంతంగా పూర్తి చేసినట్లు ఆసుపత్రి ఛీఫ్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ డాక్టర్ దీప్తి రావు తెలిపారు.బుధవారం ఆమె మాట్లాడుతూ చిన్నకోదూర్ మండలం చిలకలపల్లికి గ్రామానికి చెందిన ప్రవీణ్ (23)కు ప్రమాదం జరిగి కుడి ఎడమ దవడలకు తీవ్ర గాయాలయ్యాయి.డెంటల్ సర్జరీ డిపార్మెంట్ సహకారంతో శస్త్ర చికిత్స నిర్వహించినట్లు తెలిపారు.విజయవంతంతగా చికిత్సను పూర్తి చేసిన వైద్య బృందాన్ని అభినందించారు.అంతే కాకుండా గ్రామీణ పేద మద్యతరగతి కుటుంబాలకు కార్పోరేట్ స్థాయిలో ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ పథకం ద్వారా వివిధ రకాల వైద్య సేవలను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో డెంటల్ సర్జన్ స్వాతీ,సందీప్,వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకుల్లో కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు: తహసీల్దార్



**ప్రజాపక్షం/ హత్నూర :** హత్నూర మండలం దౌల్తాబాద్ లో బుధవారం హత్నూర తహసీల్దార్ ఫర్వీన్ షేక్ భారత్ పెట్రోల్ పంపు ఇండియన్ ఆయిల్ పంపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంకుల్లో నిల్వల గురించి అడిగి డీజిల్ పెట్రోల్ ను ఎందుకు నిల్వలు ఉంచడం లేదు, స్టాకు లేదు, అంటూ బోర్డు ఎందుకు పెట్టారని పెట్రోల్ బంకు యజామాని మల్లయ్య పై తహసీల్దార్ ఫర్వీన్ షేక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పెట్రోలు బంకుల్లో నిల్వలేదం టూ కృత్రిమ కోరతలు సృష్టిస్తే ఊరుకునేది లేదని ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెట్రోల్ బంకుల్లో పెట్రోలు స్టాక్ ఉంచాలని సూచించారు.

## ఘనంగా గంగాభవానీ విగ్రహ ప్రతిష్టాపన



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో చెరువు ప్రాంగణాన ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గంగాభవాని ఆలయంలో బుధవారం రోజున బ్రాహ్మణోత్తములచే వేద మంత్ర చరణాలతో గంగాభవాని అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవుల రాజి రెడ్డి మాట్లాడుతూ, ఈ సంవత్సరం వర్షాలు బాగా పడి అమ్మవారి కృపాకటాక్షంతో పంటలు బాగా పండాలని ప్రజలు రైతులు సుఖసంతోషాలుగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఉప్పరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఉప సర్పంచ్ సురేష్, ముదిరాజ్ సంఘం నాయకులు కాంగ్రెస్ జిల్లా నాయకులు కురుమశేకులు అంజాగౌడ్, అల్మాయపేట మల్లేష్, పద్మ బాల్రాజ్, గ్రామ ప్రముఖులు, పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# వాలిడేషన్ యాక్ట్‌ను రద్దు చేయాలి

### రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నేతల డిమాండ్




**ప్రజాపక్షం / గజ్వేల్ :** పెన్షనర్లకు నష్టం కలిగించే వాలిడేషన్ యాక్ట్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రిటైర్డ్ ఉద్యోగులు బుధవారం ధర్నా చేపట్టారు. కేంద్రం తెచ్చిన ఈ చట్టంతో పెన్షనర్లు మానసికంగా కృంగి పోతూ ఆందోళన చెందుతున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాగుల రాజిరెడ్డి, జైన సత్యం ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం ఈ నెల 25వ తేదీన వాలిడేషన్ యాక్ట్ తెచ్చిన సందర్భంగా నల్ల బ్యాడ్జీలు ధరించి బ్లాక్ డే ను పాటిస్తూ దేశ ప్రధాన మంత్రికి జిల్లా కలెక్టర్ ద్వారా మెమోరాండం పంపించాలని రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నిర్ణయించినట్లు వారు స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా పరిపాలనాధికారికి తమ వినతి పత్రాన్ని అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా భాద్యులు స్వర్గం రాజేశం, జానకిరాములు, గోపాల్, రాఘవరెడ్డి, మండల భాద్యులు ఎల్లారెడ్డి, గోపాల్ రెడ్డి, లక్ష్మయ్య, రాజిరెడ్డి, మల్లారెడ్డి, జ్ఞానేశ్వర్, తిరుపతి, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక డంప్‌ల సీజ్



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ కె గ్రామంలో నమ్మదగిన సమాచారం మేరకు అక్రమంగా నిలువ ఉన్న ఇసుక డంపును గుర్తించి బుధవారం తాహసిల్దార్ శ్రీనివాస్ 33 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకను సీజ్ చేశామని తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. ఏలాంటి పర్మిషన్ లేకుండా ఇసుక తరలిస్తే అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పర్మిషన్ లేకుండా అక్రమంగా డంపింగ్ చేసినటువంటి ఇసుకను ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ మురలి ఆర్ఐ ప్రీతి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకా

**ప్రజాపక్షం/నిజాంపేట :** పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాను అందివ్వడం జరుగుతుందని పశువైద్యాధికారి మణికుమార్ అన్నారు. నిజాంపేట మండలం కల్వకుంట గ్రామంలో బుధవారం గాలికుంటు వ్యాధి టీకాను పశువులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ, ఏప్రిల్ 10 వరకు టీకాలు అందించడం జరుగుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గ్యారంటీల గారడీతో...ప్రజలను ముంచిన కాంగ్రెస్ సర్కార్

### మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



**ప్రజాపక్షం / గజ్వేల్ :** ఆరు గ్యారంటీల అమలు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను నట్టేట ముంచిందని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ విమర్శించారు. బుధవారం అహ్మదీపూర్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరి కాగా, తలారి ఆంజనేయులు, బోయిని పెద్దోళ్ల రవి, బోయిని కరుణాకర్, ఉడిచి రవిలకు చెక్కులు అందజేసినట్లు చెప్పారు. ఆరు గ్యారంటీల నెపంతో ప్రజలను ముంచి అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ పై తిరుగుబాటు మొదలైనట్లు పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తొలిరోజే సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీ అమలుపై సంతకం చేయగా, అది అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ కు ప్రజల సంక్షేమంపై చిత్తశుద్ధి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజలను చైతన్యం చేస్తూ పోరాడుతామని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చిన రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బ్యాగరి ప్రభాకర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కో ఆప్షన్ అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామొద్దీన్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, నేతలు ఆనందం, కిష్టారెడ్డి, ముత్యం గౌడ్, సింగరేడి సంపత్ రెడ్డి, మంద యాదగిరి, మంద నరేష్, నర్సింహారెడ్డి, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# లక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

### ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా.కవ్వంపలి



**ప్రజాపక్షం/బెజ్జంకి :** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జాతర పోస్టర్‌ను బుధవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఆవరణలో రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ మండల నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూలక్ష్మీ నృసింహస్వామి ఆశీస్సులతో ప్రజలందరు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.జాతర ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు అందరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జెల్ల ప్రభాకర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,ఆలయ పూజారి శేషం మధుసూదనచారి,డైరెక్టర్లు బెజగం ప్రసాద్,గుబిరె చంద్రం,పొట్లపల్లి ప్రభాకర్,బోనాల మల్లేశం,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య,పుర్మ నారాయణరెడ్డి,ఐలేని మహేందర్ రెడ్డి,బుట్ల చంద్ర ప్రకాశ్,ఇస్కిల్ల ఐలయ్య,బోనగిరి శ్రీనివాస్,జంగిటి శంకర్,దొమ్మాటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# వ్యాలిడేషన్ యాక్ట్‌కు వ్యతిరేకంగా నిరసన



**ప్రజాపక్షం/ సదాశివపేట :** ప్రభుత్వ పెన్షనర్ దారులకు మార్చ్ 25 దుర్దినమని సదాశివపేట విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నిమ్మాయిల మల్లేశం ఆధ్వర్యంలో బుధవారం నల్లబ్యాడ్జిలతో నిరసన ర్యాలీ స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు వెళ్లి డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలోని పింఛన్ దారులకు 25 మార్చి,2025 దుర్దినమని ఈ వ్యాలిడేషన్‌కు వ్యతిరేకంగా మన రాష్ట్ర సంఘం పిలుపు మేరకు నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. భారత పార్లమెంట్ లోకసభలో వ్యాలిడేషన్ యాక్ట్ ను ఆమోదించిన ఆ చట్టప్రకారం జనవరి 1, 2026 కంటే ముందు పదవి విరమణ వారిని జనవరి 1, 2026 తరువాత రిటైర్డ్ అయిన వారికి నేరుగా విభజించి రాబోయే వేతన సవరణ సంఘం సిఫారసుల వలన నష్టం జరుగుతుందని పెన్షనర్లను విడదీయొద్దనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర సంఘం పిలుపు మేరకు అధికారులకు వినతి పత్రం అందచేయడం జరిగింది. ఇట్టి వినతిని తహసీల్దార్ ద్వారా దేశ ప్రధానికి చేరవేయడం కొరకు ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం కార్యదర్శి తుక్కుడే దాస్ కోశాధికారి చీల విశ్వనాథం, జిల్లా సంయుక్త కార్యదర్శి టీ.శ్రీనివాస్ యాదవ్, అసోసియేట్ అధ్యక్షులు బుచ్చప్ప ఉపాధ్యాక్షులు సత్యనారాయణ, చిప్పి నిర్మల సంయుక్త కార్యదర్శి బీమావు, కార్యనిర్వాహక కార్యదర్శి, మల్లేశం, ప్రచార కార్యదర్శి వారిది కాశీనాథ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చిగుర్తి అంబయ్య, అంబటి విశ్వనాథం ,పట్వారీ వీరప్ప ముఖ్య సలహాదారుడు బోడపల్లి శంకరప్ప, చింత జనార్దన్ పెంటయ్య తదతర పించన్లు పాల్గొన్నారు.

# వైభవంగా సీతారామ కల్యాణ మహోత్సవం





**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట:** మండల కేంద్రంలోని నూతన ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం ఈ సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రతి సంవత్సరం జరిగే ఎదురుకోలు కార్యక్రమానికి భిన్నంగా ఈ సారి ప్రత్యేకంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వెల్లడించింది. మేళతాళాలు, భజనలు, వేదమంత్రాల ఘోషలు, జయధ్వానాల మధ్య శ్రీరాముడు, లక్ష్మణమూర్తి ఉత్సవ విగ్రహాలు మంటపానికి చేరుకుంటాయి. అనంతరం జానకీ మాతను గత సంవత్సరాల మాదిరిగా కాకుండా ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో తీసుకొచ్చే కార్యక్రమం జరుగనుంది. తరువాత వేదపండితుల వేదమంత్రాల ఘోష మధ్య మంగళవాయిద్యాలు, తాంబూలాలు ఇచ్చిపుచ్చుకోవడం వంటి సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. చైత్ర శుద్ధ నవమి సందర్భంగా మార్చి 27, మధ్యాహ్నం 12 గంటలకు ప్రతిష్ఠా కార్యక్రమం అనంతరం నూతన ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం కనువిందుగా జరగనుంది. ఈ వేడుకను దర్శించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎదురుకోలు కల్యాణ మహోత్సవంలో పాల్గొని దేవుని కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ అధ్యక్షులు గుల్జారి కనకరాజు, సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# సరస్వతి శిశు మందిర్ 45వ వార్షికోత్సవం




**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట :** మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో 45వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధాన వక్తగా శ్రీ సరస్వతి విద్యాపీఠం విభాగ్ సైక్షనిక్ ప్రముఖ వెంకట్రామిరెడ్డి గారు హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ సరస్వతి శిశు మందిరాలు క్రమశిక్షణకు నిలయాలని వివరించారు. విద్యతోపాటు దేశభక్తి క్రమశిక్షణ సేవా జాతీయ భావనతో కూడిన విద్యను శిశు మందిరాలలో అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు నిలయాలుగా శిశు మందిరాలు నిలుస్తాయని ఆయన చెప్పారు. క్రమశిక్షణతో పాటు దేశభక్తి తో కూడిన విద్యను అందించడం అభినందనీయం అని ఆయన అన్నారు. ఈ కర్యక్రమంలో పేట ఏఎస్ఐ సంగమేశ్వర్, ప్రబంధకారిణి సభ్యులు క్రాంతి లాల్, జంగం రాఘవులు, మల్లేశం, పున్నయ్య,సాయిలు, గాండ్ సంగమేశ్వర్, ప్రధానాచార్యులు లక్ష్మీనారాయణ, ఆచార్యులు జయంత్ రెడ్డి, శ్రీనివాస్, మాతాజీలు అధిక సంఖ్యలో పోషకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని వసతి సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్యాబోధన అందేలా చూడాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి సయాని సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం జిల్లాకు విచ్చేసిన ఆమె ఎస్సీ ,ఎస్టీ బీసీ మహిళా ,శిశు, సంక్షేమ శాఖల అధికారులు ,రెవెన్యూ పోలీసు శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న వసతి సౌకర్యాలు ,మౌలిక వసతులు బోధన ప్రమాణాలు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే అంశంపై వివరంగా విచారణ చేశారు. శిథిలావస్థలో ఉన్న భవనాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్ల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలు గర్భిణీలు బాలింతలు, గుడ్లు ,పౌష్టికారం సమయానికి అందుతున్నాయా పర్యవేక్షణ ఎలా జరుగుతొంది అనే అంశాపై డిడబ్ల్యూ ను ఆరా తీశారు. అంగన్వాడీ సిబ్బంది సంక్షేమంపై వివరాలు తెలుసుకున్నారు. పోక్సో కేసులు ,మానవ అక్రమ రవాణా నేరాల నియంత్రణపై డిఎస్పితో చర్చించారు. ల్యాండ్ మేనేజ్మెంట్ చట్టాల అమలు మధ్యాహ్న భోజనానికి బియ్యం సరఫరా వంటి అంశాలపై రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు డిఎస్పి ఆర్‌డిఓ తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ద్వితీయ వార్షికోత్సవం



**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** మండలం పరిధి లోని రాంపూర్ గ్రామ శివారులో నేషనల్ హైవే రోడ్డు పక్కన వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి ద్వితీయ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి కుటుంబం నుండి బోనాలను అలంకరించి గ్రామ పురవీధుల గుండా భాజా భజన్త్రీలు ఆటపాటల తో ఊరేగింపుగా బయలుదేరి పెద్దమ్మ గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి పిండివంటలతో చేసిన నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు చిన్నలు తేడా లేకుండా అందరూ పాల్గొని ఆనంద ఉత్సవాల నడుమ ద్వితీయ వార్షికోత్సవం జరుపుకున్నారు.

